

జడ్చర్లలో విద్యుత్ దీపాలతో అలంకరించిన ఎంబీ బేథని చర్చి



క్రిస్టియన్‌పల్లిలో విద్యుత్ దీపాలతో అలంకరించిన ఎంబీ చర్చి



జడ్చర్లలో ముస్తాబైన ఎంబీ సెంటినరి చర్చి



చిన్నచింతకుంట ఎంబీ సీయోన్ చర్చి

చర్చిలు ముస్తాబు

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను జరుపుకోనున్నారు. క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పండుగను పురస్కరించుకొని క్రైస్తవులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మంగళవారం రాత్రి పలు చోట్ల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు సందేశాలు ఇచ్చారు. కేకులు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్

క్లుప్తంగా

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై చర్యలు చేసుకోవాలని విశ్వసనీయ దళిత బహుజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వసనీయ దళిత బహుజన ప్రజా సంఘాలు రాఘవచారి, కృష్ణయ్య, శాంతికుమార్, పెంటయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేశం గర్వించదగ్గ వ్యక్తిని అమిత్‌షా అవమానించడం సరికాదన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, తిమ్మప్ప, సుదర్శన్, చంద్రశేఖర్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని ఎరుకల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకట్రాములు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిగ్రీ లెక్చరర్స్ నియామకాల్లో జిల్లాకు చెందిన కె.మహేందర్, జె.ఉమామహేశ్వరి ఉద్యోగాలు సాధించగా వారిని శాలువాలతో సన్మానించారు. ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు, నాయకులు రమణయ్య, రామస్వామి, వెంకటస్వామి, భీమయ్య, బలరాం పాల్గొన్నారు.

కేటీఆర్, హరీశ్‌రావుకు ఘనస్వాగతం



జడ్చర్ల టౌన్: నేరెళ్లపల్లికి వెళ్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు జడ్చర్లలో మున్సిపల్ పాలకవర్గం, నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి మంగళవారం ఘనస్వాగతం పలికారు. అక్కడ నాయకులు, కార్యకర్తలు వారితో ఫొటోలు దిగేందుకు ఉత్సాహం కనబర్చారు. నసురుల్లాబాద్‌లో వంద మందికిపై మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి సాగనంపారు. వారివెంట మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

దండు దేవన్నకు ఘన సన్మానం

మహబూబ్‌నగర్ రూరల్: మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా దండు దేవన్నకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి నియామక పత్రాన్ని అందజేశారు. మంగళవారం స్థానిక కమ్యూనిటీహాల్‌లో దండు దేవన్నను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు పిడమర్తి రవికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొర్ర సురేష్, నాయకులు యాదయ్య, గోపాలకృష్ణ, గౌరిట దినేష్, శివరాములు, కృష్ణ, అరుణ్‌కుమార్, కృష్ణకాంత్, రామకృష్ణ, విజయ్, వెంకట్రాములు, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రానికి చెందిన పేరూర్ రమేష్ తల్లి శంకరమ్మ ఈనెల 18న మృతి చెందింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని మంగళవారం అడ్డాకుల, మూసాపేట మండలాల మాజీ జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, బీఆర్ఎస్ పార్టీ మూసాపేట మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్ పరామర్శించారు.

మల్లికార్జున్ సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ఆయన విగ్రహానికి ఘన నివాళి



మల్లికార్జున్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా అభివృద్ధికి కేంద్ర మాజీ మంత్రి మల్లికార్జున్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మల్లికార్జున్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీలో ఆయన విగ్రహానికి, డీసీసీ కార్యాలయంలోనూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, వినోద్‌కుమార్, సిరాజ్‌ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓస్ భవన్‌లో అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడు తాటికొండ నరసింహాయాదవ్ ఆధ్వర్యంలో యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవుల జనాభాను దృష్టిలో ఉంచుకొని ఈ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్‌యాదవ్‌కు ముడా చైర్మన్ పదవిని ఇచ్చినట్లు తెలిపారు. ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ మాట్లాడుతూ యాదవ సామాజికవర్గం గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా మద్దతు ఇచ్చిందన్నారు. యాదవులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ జిల్లా చైర్మన్ శాంతయ్యయాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య యాదవ్, తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోకులం వెంకటేష్‌యాదవ్, నాయకులు సాయన్నయాదవ్, చందుయాదవ్, బైకని బాలుయాదవ్, జుర్రు నారాయణయాదవ్, రమేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా జగన్‌మోహన్‌రెడ్డి

నవాబుపేట: ప్రసిద్ధ పర్వాతాపూర్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా జగన్‌మోహన్‌రెడ్డిని ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పదవిని ఆనవాయితీగానే కాకర్లపహాడ్ గ్రామానికే కట్టబెట్టారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆనవాయితీకే జైకొట్టడంతో పాలకవర్గం మొత్తం కాకర్లపహాడ్‌కే వరించింది. పాలకవర్గం సభ్యులుగా పాశం రామస్వామి, గడ్డమీది మల్లేష్, మేగ్యానాయక్, శివరాజ్, రవీందర్, ఆంజనేయులు, రమాదేవి, బాలకిష్టయ్య, బాలస్వామి, శాంతయ్య, నర్సింహులు, రాంచంద్రయ్య, రవిని నియమించనున్నట్లుగా తెలిసింది. ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా దేవాలయ ప్రధానపూజారి శ్రీకాంత్‌శర్మను నియమించారు. గురువారం జరిగే ప్రమాణ స్వీకారానికి జడ్చర్ల ఎమ్మెల్యే హాజరుకానున్నారు.

28 నుంచి ఏపీజీవీబీ సేవలకు అంతరాయం

జడ్చర్ల: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు(ఏపీజీవీబీ) సేవలకు ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు అంతరాయం కలుగుతుందని ఆబ్యాంకు అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 493బ్రాంచ్‌లు జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం అవుతున్నాయి. ఈ సందర్భంగా యూపీఐ, ఏటీఎం, మొబైల్‌బ్యాంకింగ్ , ఏఈపీఎస్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు నాలుగు రోజులు అందుబాటులో ఉండవని తెలిపారు. ఖాతాదారులు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

సిఫారసు లేఖలకు ప్రాధాన్యమివ్వాలి

జడ్చర్ల: టీటీడీ(తిరుమల తిరుపతి దేవస్థానం)లో తాము భక్తులకు సిఫారస్ చేసే లేఖలకు ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గతంలో ఎమ్మెల్యేల సిఫారసు లేఖలకు అనుమతి ఉండేదని, అక్కడ టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు ఉత్తరాలను రద్దు చేసిందన్నారు. ఇప్పటికైనా టీటీడీ స్పందించి తమ లేఖలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

నేడు ఆదిత్య స్వామి రాక

దేవరకద్ర: స్థానిక అంబేడ్కర్‌నగర్ బాలుర జూనియర్ కళాశాల దగ్గర బుధవారం ఉదయం 10గంటలకు జరిగే అయ్యప్ప స్వామి పడిపూజకు బిజ్వార్ అంబత్రయశక్తి పీఠం పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామి వస్తున్నారని గురుస్వామి కరణం రాజుస్వామి, నారికేళస్వామి బాల్‌రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పడిపూజకు అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

రాజ్యాధికారం కోసం పోరాడాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాడాలని ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు మైత్రియాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 10 శాతం ఉన్నవాళ్లు రాజ్యాధికారం అనుభవిస్తుంటే 90శాతం ఉన్న బహుజనులు మాత్రం వాళ్లకు జైకొడుతు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనులు రాజ్యాధికారం దిశగా పయనించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



పాత మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: దేవరకద్రకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పాత మండల పరిషత్ భవనం, మూతపడ్డ రైల్వే గేటు, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్, బస్టాండ్ ప్రాంతాల్లో కాలినడకన తిరిగి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రాల్లో తప్పనిసరిగా కోర్టు ఉండాలని, కానీ ఇక్కడ లేకపోవడంతో ఈ విషయాన్ని హైకోర్టు అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. మండల పరిషత్ పాత భవనంలో కోర్టును ఏర్పాటుచేస్తామన్నారు. డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. దేవరకద్రను మున్సిపాలిటీగా మార్చడంపై ప్రజల తరఫున సీఎంకు మరోసారి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేయిస్తామని, వారం రోజుల్లో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. నియోజక వర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటుచేసి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, కొకుంట్ల రాఘవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు వట్టెం శివకుమార్, గోవర్ధన్‌రెడ్డి, ఫారూఖ్, అంజన్‌కుమార్‌రెడ్డి, ఆది హన్మంతరెడ్డి, జవహర్, నర్సింహారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాంపాండు, హన్మంతరెడ్డి, రాము, రాములు, గోపాల్, బుచ్చన్న పాల్గొన్నారు.

నేడు కోయిల్‌సాగర్‌కు ఎమ్మెల్యే రాక

దేవరకద్ర: కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేయడానికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బుధవారం ఉదయం 11 గంటలకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుడి, ఎడమ కాల్వల ద్వారా యాసంగి పంటలకు సాగునీటిని విడుదల చేస్తారన్నారు. మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు హాజరుకావాలని కోరారు.

చికెన్ వ్యర్థాల సేకరణ వేలం వాయిదా

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కేవలం మూడు నెలల కాలానికి వేలంలో కనీస ధర రూ.పది లక్షలు పాడలేమని చికెన్ వ్యర్థాల సేకరణ టెండర్‌దారులు పేర్కొనడంతో మున్సిపల్ అధికారులు ఈనెల 27వ తేదీకి వాయిదా వేశారు. ఈ ఏడాది జూన్ 25న నిర్వహించిన ఈ టెండర్లలో తొమ్మిది నెలల కాలానికి ఖాజాగయాసుద్దీన్ రూ.15.30 లక్షలకు దక్కించుకున్నారు. అయితే జిల్లా కేంద్రంలోని కొందరు చికెన్ దుకాణ దారులు తమకూ కొంత కమీషన్ ఇవ్వాలని తరచూ గొడవ పడుతుండటంతో ఆయన ఇటీవల టెండర్ రద్దు చేయించుకున్న విషయం విదితమే. దీంతో తిరిగి మూడు నెలల కాలానికి మంగళవారం టెండర్ ప్రక్రియ చేపట్టగా అంత పెద్ద మొత్తం చెల్లించలేమని పాల్గొన్న ఏడుగురు లిఖితపూర్వకంగా తెలిపారు. మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈఅంశాన్ని చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామన్నారు.

స్థల పరిశీలన

కోయిల్‌కొండ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటికి మంగళవారం హౌసింగ్ డీఈ పుష్పలత, ఎంపీడీఓ కాళప్ప స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తుందన్నారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్, సత్యపాల్‌రెడ్డి, యాదవ్‌కుమార్, హన్మిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీలో ఎలక్ట్రిషియన్‌గా విధులు నిర్వహిస్తున్న తప్పెటి కృష్ణయ్య(61) మృతిచెందాడు. మంగళవారం అంత్యక్రియల కోసం మున్సిపాలిటీ నుంచి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత పరామర్శించారు.

కొల్లూర్‌లో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

నవాబుపేట: మండలంలోని కొల్లూర్ గ్రామం అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగింది. మంగళవారం సాయినాథ్‌గౌడ్ నివాసంలో జంగయ్య అయ్యప్ప పడిపూజ చేశారు.

కిందపడి వ్యక్తికి గాయాలు

జడ్చర్ల టౌన్: రైలు వస్తుందని వేగంగా పరుగెత్తే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం జడ్చర్లలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులకు వచ్చి ఆలూరులో ఉంటున్న బీహార్‌కు చెందిన విజయ్ అనే వ్యక్తి మంగళవారం జడ్చర్ల రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు వస్తుండటాన్ని గుర్తించి పరుగెత్తబోయి కిందపడ్డాడు. ఇది గమనించిన లోకో పైలెట్ రైలును నిలిపివేశాడు. ఈ ప్రమాదంలో అతడికి గాయాలయ్యాయి. రైల్వే సిబ్బంది రాధాకృష్ణరెడ్డి 108కు సమాచారం అందించి బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. అతడి కాలు విరిగటంతో జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు 108 సిబ్బంది శివకుమార్‌రెడ్డి తెలిపారు.

రామస్వామికి నివాళి

మహబూబ్‌నగర్ రూరల్: బహుజన మహాసేయుల శోభయాత్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాతపాలమూరు జైభీమ్‌చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు పెరియార్ రామస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కమిటీ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు సింగిరెడ్డి పరమేశ్వర్, వెంకటస్వామి, ప్రవీణ్‌కుమార్, టీచర్ చెన్నయ్య, పాతూరు రమేష్, బొర్ర సురేష్ పాల్గొన్నారు.

జితేందర్‌రెడ్డికి ఘన సన్మానం



జితేందర్‌రెడ్డిని సన్మానించిన రెడ్డి సేవా సమితి ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాష్ట్ర క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో పాలమూరు రెడ్డిసేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని వారు కోరారు. ఆసమితి ఉమ్మడి జిల్లాఅధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్‌రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రచారకార్యదర్శి సలమద్ది సురేందర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల నారాయణరెడ్డి, లింగారెడ్డి, పాల్గొన్నారు.

సాధిక్‌అలీ కుటుంబానికి పరామర్శ

ఇటీవలే మృతిచెందిన సీనియర్ అథ్లెట్ సాధిక్‌అలీ కుటుంబాన్ని ఏపీ జితేందర్‌రెడ్డి పరామర్శించారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి చేరుకున్న ఆయన బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరపున ఆకుటుంబాన్ని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డీవైఎస్ఓ శ్రీనివాస్, ఒలింపిక్ సంఘం సభ్యులు, క్రీడాసంఘాల ప్రతినిధులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ రూరల్: ఏపీ జితేందర్‌రెడ్డిని మంగళవారం ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ ఒలింపిక్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు.

28 నుంచి సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌షా ఉర్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మత పెద్దలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌షా బాబా రహెమతుల్లా అలై 86వ ఉర్సు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభకానున్నట్లు ముతవల్లీ మహ్మద్ అబ్దుల్ జమీర్ ఖాద్రీ తెలిపారు. మంగళవారం దర్గా సమీపంలోని మజీద్‌లో ఉర్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28న ఉదయం గుస్లేషరీఫ్ (జలాభిషేకం), మధ్యాహ్నం జామియ నిజామియా యూనివర్సిటీ వీసీ ముఫ్తి ఖలీల్ అహ్మద్, ప్రొఫెసర్ ముఫ్తి జియావుద్దీన్‌ను ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. 29న గంథోత్సవం, 30న దీపారాధన, 31న ఉదయం ఫాతేహాలు ఉంటాయన్నారు. ఉర్సులో కర్నూల్‌కు చెందిన తాహెర్‌షా ఖాద్రీ పీఠాధిపతి మహ్మద్ పీర్ హుస్సేన్, హజ్రత్ హయతుల్లాబాషా ఖాద్రీ దర్గా పీఠాధిపతి సయ్యద్ ఇనాయతుల్లాషా ఖాద్రీ, సైఫుల్లా ఖాద్రీ, మౌలానా రిజ్వాన్ పాష ఖాద్రీ ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలిపారు. వేడుకల్లో హైదరాబాద్‌కు చెందిన జావీద్‌అలీ, వాహెబ్ నియాజీ ఖవ్వాలి ఆలపిస్తారన్నారు. ఆలిండియా సున్ని ఉల్మా మషాయఖ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మొహసిన్‌పాష ఖాద్రీ, వారిస్‌పాష ఖాద్రీ, అన్వర్‌పాష, అజీజ్ మాదుం, అహ్మద్‌పాష, ఖదిర్ అజిజి, మహ్మద్ జఫర్, ఖాదర్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్వినిచంద్రశేఖర్ మంగళవారం మద్దతు తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించాల ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పురేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, మారుతి, నారాయణ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్..: సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, జిల్లా అధ్యక్షుడు మహమూద్ మద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

త్వరలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు



మాట్లాడుతున్న టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లాలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నామని టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది కవులు, కళాకారులు, రచయితలు ఉన్నారన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు, గ్రామీణ కళాకారులను సమీకరించి పెద్దఎత్తున ఈ ఉత్సవాలు చేపడతామన్నారు. అంతకుముందు జిల్లా ఆహ్వాన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా డా.మధుసూదన్‌రెడ్డి, అధ్యక్షుడిగా జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా వి.కుమార్, ఉపాధ్యక్షులుగా కుర్మయ్య, వి.పద్మ, ప్రమోద్, కార్యదర్శులుగా ప్రశాంత్, భరత్, రాము, బాలచంద్రుడు, ఎన్నికయ్యారు.